# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# చనిపోయి మరలా బ్రతికిన బాలిక

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

యాయీరు దేవుని భయము కలిగిన ఒక యూదా మత నాయకుడు. ఒక దినాన్న తాను ఎంతో ప్రేమించే పన్నెండు సంవత్సరముల తన కుమార్తెకు తీవ్రమైన అనారోగ్యం వచ్చింది.



ఎవరు కూడా ఆమెను బాగుచేయలేకపోయారు.

ఆమె మరణించుటకు

సిద్ధంగా ఉంది.



యేసు తన కుమార్తెను బాగుచేయగలడని యాయీరు నమ్మి యేసును వెదకుటకు వెళ్ళాడు.



తన తోటి యూదా మతనాయకులు యేసును యిష్టపడరను సంగతి తెలిసినను అతడు పట్టించుకొనక తన కుమార్తె మరణించకముందే




యేసు చుట్టూ అనేక
బహుజనసమూహములు
ఉన్నప్పుడు
యాయీరు
వచ్చి యేసు
పాదముల
మీద పడి ...



..."నా చిన్నకుమార్తె
చావనైయున్నది;
నీవువచ్చి
నీచేతులను
ఆమెపై
ఉంచినయెడల

ఆమె
బ్రదుకుతుంది"
అని వేడుకొన్నాడు.



యేసు యాయీరుతో
వెళ్ళాడు. కాని అక్కడ
అనేకమంది
జనసమూహములు
మీదపడుచున్నందున
వారు ముందుకు
వెళ్ళలేకపోయారు.



ఒక స్త్రీ పన్నెండు సంవత్సరములనుండి రక్తస్రావరోగముతో బాధపడుచు తనకున్నదంతా వైద్యానికే ఖర్చుపెట్టింది. కాని ఆమె రోగము నయము కాలేదు. ఆమె యేసును చూడాలని ఎంతో ఆశించింది.



నేను ఆయన (యేసు)
వస్త్రములు మాత్రము
ముట్టిన బాగుపడుదుననుకొని
ఆయన వెనుకకు వచ్చి ఆయన
వస్త్రపు చెంగును ముట్టింది.



గొప్ప అద్భుతం జరిగింది,
ఆమె స్వస్థపరచబడింది.
వెంటనే ఆమె రోగము ఆమెను
విడిచిపెట్టినట్లు గ్రహించినది.
యేసు–నా వస్త్రములు
ముట్టినది ఎవరని
అడిగినప్పుడు ఆమె
భయముతో యేసు
ముందుకు వచ్చి జరిగిన
సంగతిని వివరించింది.



ఇంతలో సేవకులు యాయీరు యింటినుండి వచ్చారు. వారి ముఖాలు విచారముగా ఉన్నందున జరిగిన సంగతి యాయీరుకు తెలిసిపోయినట్లుంది. నీ కుమార్తె మరణించినదని వారు యాయీరుకు చెప్పారు.



ఒకవేళ ఆ స్త్రీ
(రక్తస్రావముగల స్త్రీ)
ఆలస్యం చేయకుండ
ఉండిఉంటే యాయీరు
కుమార్తె చనిపోయేది
కాదేమో! యాయీరు
ప్రియ కుమార్తె
మరణించినది.

ఆ సంగతిని యేసు వినినప్పుడు యాయీరుతో-
"భయపడకుము, నమ్మిక మాత్రముంచుము,
నీకుమార్తె బాగుపడుతుంది అని
చెప్పాడు." మరణించిన తన
కుమార్తె బ్రతుకుతుందని
యేసు చెప్పిన మాటలను
నమ్మడం యాయీరుకు
ఎంత కష్టమైఉంటుంది.



యాయీరు యింటిదగ్గర అనేక మంది ఏడ్వడంచూసి యేసు వారితో- "ఈ చిన్నది నిద్రించుచున్నది గాని చనిపోలేదు" అని చెప్పాడు. అందుకు వారు ఆయనను అపహసించారు. ఆ అమ్మాయి చనిపోయినదని వారికి తెలుసు.



యేసు వారినందరిని యింటిలోనుండి పంపివేసి
ఆచిన్నదాని చెయ్యి పట్టుకొని–చిన్నదానా, లెమ్మని
చెప్పగా ఆమె మరలా
తిరిగి బ్రతికినది.



యాయీరు, అతని భార్య, యేసు యొక్క ముగ్గురు శిష్యులు యేసు ఆ చిన్నదానితో పలికిన మాటలు విన్నారు. ఆ చిన్నది కూడా వినిఉంటుందా?



చనిపోయిన ఆ చిన్నది యేసు ఆజ్ఞాపించగానే ప్రాణము తిరిగి వచ్చింది. ఆ చిన్నది వెంటనే లేచి కూర్చున్నది. యేసు ఆ చిన్నదానిని బ్రదికించాడు.



జరిగినదానిని చూచి ఆమె తలిదండ్రులు ఆశ్చర్యపోయారు. ఆ చిన్నదానికి తినుటకు ఏదైనా యివ్వమని
యేసు
వారితో
చెప్పాడు.



వారు ఎంత సంతోషించి ఉంటారు, ఎంతగా ఆయనకు ఋణపడి ఉంటారు. తన ప్రేమచేత, శక్తిచేత యేసు మరలా ఆ చిన్నదానికి జీవమిచ్చాడు.



చనిపోయి మరలా బ్రతికిన బాలిక

ఈ కథను మనము బైబిలులో

మార్కు 5, లూకా 8 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గ్నృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్ను చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16